# తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదు

- కోదాడ పర్యటనలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలో శుక్రవారం రూ.08 కోట్లతో నిర్మిస్తున్న ఆర్ & బి గెస్ట్ హౌస్ డివిజన్ కార్యాలయం, రూ 4 కోట్లతో నిర్మిస్తున్న కోర్టు బిల్డింగ్, రూ 5.10 కోట్లతో నిర్మిస్తున్న ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ పనుల పురోగతిని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి పరిశీలించి పనులు నాణ్యతతో నిర్మిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంత్రి మాట్లాడుతూ కృష్ణానది నీటి పంపకాల్లో గత ప్రభుత్వం తెలంగాణ కు 34 % (299 టి ఎం సి లు ), ఆంధ్రకు 66 % (512 టి ఎం సి లు ) అంగీకారం చేసుకోవటం వల్ల ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలు నష్టపోయాయని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి కృష్ణ జలాలో 71% తెలంగాణకు దక్కేలా పోరాడుతున్నామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో నీటి పారుదల రంగానికి 1.83 లక్షల కోట్ల కేటాయించినప్పటికి కృష్ణ నది పై తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, భీమా, నెట్టెం పాడు,కొడంగల్ నారాయణపేట, డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ లు పూర్తి చేయలేదని మేము అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్ట్ లు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వచ్చే మూడు సంవత్సరాల్లో కృష్ణా నదిపై నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల నష్టపోయిన కృష్ణ, గోదావరి జలాల్లో తెలంగాణ కు దక్కాలసిన వాటా లో ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోబోమని వాటా కోసం సుప్రీం కోర్ట్, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం, నది ట్రెబ్యూ నల్స్ ముందు బలమైన వాదనలు వినిపించి సాధిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు,ఎస్ ఈ లు నాగభూషణం శివతేజ, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్డీవోలు సూర్యనారాయణ, వేణుమాధవ్, తహసిల్దార్ వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో పలు సమస్యలను పరిశీలించిన సర్పంచ్, పాలక వర్గం

**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ దాస్ పేటలో గల పలు సమస్యలను సర్పంచ్ ఎలగందుల నర్సింహులు స్వయంగా పర్యవేక్షించారు.కిషన్ దాస్ పేట లో గల ఇందిరమ్మ కాలనీలోని వాణిశ్రీ ఇంటి పై నుండి గల విద్యుత్ వైర్లను తీసివేయడానికి అదే విధంగా కిషన్ దాస్ పేటలో పెచ్చులుడుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం, అక్కడే గల అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడారు. తనకు మంజూరైన నిధుల వరకు అంగన్వాడి కేంద్రం నిర్మించామని మిగతా పనులు చేయాలంటే ప్రభుత్వం నుండి నిధులు ఇప్పిస్తే పనిచేస్తానని కాంట్రాక్టర్ ఉత్తం అంజయ్య పేర్కొన్నారు. అదేవిధంగా నాలుగో వార్డ్ లో ఖాళీ గా ఉన్న హ్యాండిల్ బోర్ ను పరిశీలించి అందులో ఉన్న పైపులను బస్టాండ్ వద్ద గల బోరులోకి తీసుకెళ్లడానికి పరిశీలించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ బందరపు బాల్ రెడ్డి, వార్డు సభ్యులు లింగాపురం ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మేగి నర్సయ్య,సెస్ లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

## యాదాద్రీశుడిని దర్శించుకున్న ఏఐసీసీ కార్యదర్శి



**దశ, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని ఏఐసీసీ కార్యదర్శి, కాంచీపురం మాజీ ఎంపీ విశ్వనాథన్ శుక్రవారం దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆలయ అర్చకులతో కలిసి ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేసి లడ్డూ ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్



**దశ, యాదగిరిగుట్ట :** శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.



## విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలో అందుబాటులోకి వచ్చిన నూతన స్మశాన వాటిక

**దశ, కారేపల్లి:** గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన స్మశాన వాటిక శుక్రవారం నుండి అధికారికంగా వినియోగంలోకి వచ్చింది. దాసరి శాంతమ్మ శుక్రవారం స్వర్గస్తులయ్యారు. వారి మరణం గ్రామానికి తీరని లోటు. అయితే, నేడు ఆమె అంతిమ సంస్కారాలను నూతనంగా ఏర్పాటు చేసిన స్మశాన వాటికలోనే నిర్వహించడం జరిగింది. తద్వారా శుక్రవారం నుండి ఈ స్మశాన వాటిక గ్రామానికి అందుబాటులోకి వచ్చిందని పంచాయతీ వర్గాలు మరియు గ్రామ పెద్దలు తెలియజేశారు. గ్రామస్తుల సౌకర్యార్థం.. చాలా కాలంగా గ్రామస్తులు ఎదురుచూస్తున్న ఈ స్మశాన వాటిక అందుబాటులోకి రావడం వల్ల, ఇకపై అంతిమ సంస్కారాల నిర్వహణలో గ్రామ ప్రజలకు అన్ని రకాల వసతులు మరియు సౌకర్యాలు లభించనున్నాయి. పద్ధతి ప్రకారం, సకల మర్యాదలతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. "విశ్వనాథపల్లి గ్రామ నివాసి దాసరి శాంతమ్మ అంత్యక్రియలతో ఈ స్మశాన వాటిక ప్రారంభమైంది. శుక్రవారం నుండి ఇది గ్రామస్తులందరికీ అందుబాటులో ఉంటుందని అందరికీ తెలియజేస్తున్నాము." శాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని మనమంతా కోరుకుందాం.

# విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

- సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి
- పేటలో గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనం ప్రారంభం
- విద్యార్థుల సమక్షంలో గుంటకండ్ల వేమన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని, పోటీతత్వంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని నాగారం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో డిబేట్ పీరియడ్ ఉండేదని, డిబేట్ పీరియడ్ పెడితే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనానని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మనుమడు, మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కుమారుడు గుంటకండ్ల వేమన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కళాశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, అధ్యాపకులు వీడీఎస్ ప్రసాద్, వాసు, గురువయ్య, సైదులు, బషీర్, ఉన్నిసా, వెంకట కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల కోసం ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

- రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళల ఆవేదన
- పట్టించుకోని అధికారులు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం
- తమకు నీళ్లు అందించాలని మహిళల ధర్నా



**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండల కేంద్రంలో గత రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ రెండు నెలల నుండి నల్లాలు రాక నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అధికారులు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని అధికారులు మరియు గ్రామపంచాయతీ కార్యవర్గం నిమ్మకు నీరేత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పండుగ దగ్గరికి వస్తున్న కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేక బోర్ల కానుండి బిందెలతో మోసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి తమకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నూరు పూర్ణమ్మా, కటకం ఈశ్వరమ్మ , లింగమ్మ, తడకమళ్ల గంగమ్మ, తడకమళ్ల యాదమ్మా, తడకమళ్ల హేమలత, పానగంటి స్వప్న, కటకం రామ, జ్యోతి, కటకం రవి, బొంకూరి మల్లేష్ , తడకమళ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ కిషన్ దాస్ పేటలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

- పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు.
- రంగురంగుల ముగ్గులతో అలరించిన విద్యార్థులు.
- గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం.




**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి వేడుకలను విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాధారణలో రంగురంగుల రంగవల్లులు, ముగ్గులు వేస్తూ పాటలు ,నృత్యాలతో పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు. అనంతరం విద్యార్థులు రకరకాల పతంగులు ఎగురవేశారు.ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు 1వ, 2వ, 3వ, 4వ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భట్టారి సంపత్ కుమార్, ఉపాధ్యాయులు తుమ్మనపెల్లి నరేష్,పంపరి రజిత, వివిలు నీలిమ, రమ్య, రజని, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా వాహనాల దారి మల్లింపు




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సంక్రాంతి పండుగకు ఆంధ్రా వెళ్లే వాహనదారులు పోలీసు సూచనలు పాటించాలని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలిపినారు. వాహనాల రద్దీ పునరుద్ధరణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సూర్యాపేట రూరల్ పరిది జాతీయరహదారి 65 పై మళ్లింపు చర్యలు తీసుకోవడం జరిగినదని సిఐ తెలిపారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనాలకు మార్గం చూపిస్తూ సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల వద్ద డైరెక్షన్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వాహనదారులు గమనించి వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం వెళ్లే వారు ఈ మార్గాన్ని అనుసరించాలి. వాహనాల రద్దీ పునరుద్ధరణ, ప్రమాదాల నివారణలో భాగంగా చర్యలు చేపట్టడం జరిగినది అని తెలిపారు.

## కారేపల్లి శ్రీ లక్ష్మీ ప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం



**దశ, కారేపల్లి:** మండల కేంద్రమైన కారేపల్లి రైల్వే గేట్ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ ప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుమారు రైతులు నిల్వ చేసుకున్న 1100 కు పైగా క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. దాదాపుగా రూ.15 లక్షల నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక శాఖ తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఈ అగ్ని ప్రమాదం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. షార్ట్ సర్క్యూట్ పేరుతో ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకుని అవకాశం కూడా ఉండటం వల్ల ప్రమాదంకు గల కారణాలు తప్పుదోవ పట్టించేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తున్నట్లు పలు కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## నాచారం HMT నగర్ డివిజన్ లో పాతంగుల పంపిణీ

- పోతగాని గోపాల్ గౌడ్

**దశ, ఓయూ:** సంక్రాంతి సందర్భంగా నాచారం, hmt నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో గాలిపటాలను (పతంగ్)పంపిణి చేసిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సంక్రాంతి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.పిల్లలు పతంగులు ఎగురవేసేప్పుడు పెద్దలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాధాకరమైన చైనా మాంజాలను వాడొద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి,రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, మొర నర్సింహా రెడ్డి,రమేష్, గంధమల్ల గోపి, నవీన్ చింటు, మంజులవాణి, అరుణ, కళావతి, పార్వతి మరియు ఇతర నాయకులు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తదనంతరం విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆటపాటలతో పలువురుని అబ్బురపరిచారు. విద్యార్థుల ప్రత్యేకమైన వేషధారణ పలువుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ.జీ.ఎం ముద్రకోల రాజు ,డిన్ రవీందర్, ఇన్చార్జిలు ఓదేలు , దివ్య ,పూర్ణిమ ,ఏ.వో శేఖర్ పి.ఈ.టి బాపూ రెడ్డి , శ్రీకాంత్,నరేందర్,కల్పలత , భార్గవి ,సుహిత ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.






## స్వాతి హై స్కూల్లో సంక్రాంతి సందడి

- విద్యార్థులు విచిత్ర వేషధారణలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** పాల్వంచ బొల్లారిగూడెంలో ఉన్న స్వాతి హై స్కూల్ లో శుక్రవారం సరదాగా సంక్రాంతి సంబరాలు సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మగ పిల్లలు పతంగులు ఎగరేశారు. ఆడపిల్లలకి రంగోలి కాంపిటీషన్ పెట్టి బహుమతులు అందజేశారు. భోగి మంటను పెట్టారు. తర్వాత చిన్నపిల్లలకు భోగి పళ్ళను పోశారు. మరికొందరు పిల్లలు హరిదాసు వేషాలలో ఆడి పాడారు. ఈ సంబరాలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నీలిమ చౌదరి, కరస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి, కోఆర్డినేటర్ భవాని, విజయలక్ష్మి, శ్రీనివాస్, కావ్య, తిరుపతమ్మ, స్వాతి, సుప్రియ, పూజిత, శ్యామల, శ్రావణి, బాలాజీ, స్వప్న సమత, నహీం, కళ్యాణి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ఆకట్టుకున్న ముందస్తు సంక్రాంతి వేడుకలు



**దశ, నడిగూడెం :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మూడు రోజులు నిర్వహించే భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ విశిష్ట విశిష్టతలను విద్యార్థులకు అర్థమయ్యేలా శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన వేడుకలు ఆకట్టుకున్నాయి చిన్నారులకు సామూహికంగా భోగి పండ్లు పోశారు పల్లె వాతావరణ కల్పించేలా గుడిస ఎడ్లబండి పంటలు ఇంటికి చేరే రైతన్న ఉత్సాహం భోగిమంటలు హరిదాసు గోదాదేవి శ్రీనివాసుడు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు మన పండుగల విశిష్టతలను విద్యార్థులకు తెలియపరిచేందుకే ముందస్తు వేడుకలు నిర్వహించినట్టు పాఠశాల కరస్పాండెంట్ బుస మహేష్ ప్రిన్సిపాల్ బుస్సా సులోచన పేర్కొన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు రాంబాబు లక్ష్మీ మల్లిక రజియా స్వప్న నాగమణి శిరీష వీర కుమారి సాజిదా భవాని విజయ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**దశ, న్యూస్:** మల్కాజిగిరి జనవరి 10న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా హనుమంత్ రావు సతీమణి మైనంపల్లి వాణి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆదర్శప్రాయమని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు సేవా భావన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ వేడుకలు విజయవంతంగా జరగడంలో కార్యకర్తలు, అభిమానులు విశేషంగా సహకరించారు.

## నడిగూడెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్



**దశ, నడిగూడెం:** పోలీస్ స్టేషన్ల తనిఖీలలో భాగంగా శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ నరసింహ గారు నడిగూడెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనికి చేసి పోలీస్ స్టేషన్ రికార్డ్స్, స్టేషన్ పరిసరాలు పరిశీలించానారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమమైన పోలీసు సేవలు అందించాలని అన్నారు, ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ఉంటూ వారికి భరోసా కల్పించాలి అని సూచించారు. పిటిషన్ మెన్స్మెంట్ సిస్టం పటిష్టంగా పని చేయాలి, అంతర్జాల నమోదు చేయాలి అన్నారు. మండల పరిధిలో అక్రమరవాణా, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలి అన్నారు, సంక్రాంతి పండుగ వేళ ఎలాంటి గొడవలు జరగకుండా నిఘా ఉంచాలి. కోడి పంధాలు, పేకాట నిర్వహించకుండా చూడాలని ఆదేశించారు.

## శిల్పారామంలో ఘనంగా ఈనెల 21న మాదిగ వర్గానికి చెందిన సర్పంచులకు సన్మానం

❖ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న పిలుపుమేరకు



**దశ, ఓయూ:** ఉప్పల్ శిల్పారామంలో ఈనెల 21న మాదిగ వర్గానికి చెందిన సర్పంచులకు సన్మానం చేస్తున్నట్లు మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మంచాల యాదగిరి అన్నారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చాగంటి రాజేష్ ఆధ్వర్యంలో శిల్పారామంలో జరిగే సన్మాన సభ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న పిలుపుమేరకు నూతన సర్పంచులను ఉప్పల్ శిల్పారామం లో సన్మాన సభను తెలంగాణ మాదిగలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మరియు మాదిగ ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విజయ్ కుమార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో గిద్దవారిగూడెం

❖ ముమ్మరంగా పంచాయతీ పనులు, చిన్నారులకు దుస్తుల పంపిణీ



**దశ, కారేపల్లి:** గ్రామ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా గిద్దవారిగూడెం గ్రామపంచాయతీ అడుగులు వేస్తోంది. సర్పంచ్ మీసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంలోని మౌలిక వసతుల కల్పన మరియు సామాజిక సేవా కార్యక్రమాలు శుక్రవారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ప్రతిపాదికన డ్రైనేజీ మరియు పైప్‌లైన్ మరమ్మతులు గ్రామంలోని మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించి జేసీబీ సహాయంతో డ్రైనేజీ కాలవలను శుభ్రం చేయించారు. అదేవిధంగా, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా పాత పైప్‌లైన్ లీకులను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల వెంకటేశ్వర్లుతో పాటు ఉప సర్పంచ్ ధనలక్ష్మి ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి బి. రమేష్, మరియు ముఖ్య నాయకులు బి. పద్మ, ఈసం కోటయ్య, కె. చిన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు అభివృద్ధి పనులతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ గిద్దవారిగూడెం ముందుంటోంది.



స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. చిన్నారి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసానిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిఎస్ హెచ్ఎం రమేష్ అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఇతర సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. సర్పంచ్ సందేశం: "మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. పారిశుధ్యం, తాగునీరు వంటి కనీస అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాం. అదేవిధంగా చిన్నారుల విద్య, ఆరోగ్యం విషయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటాం." అని సర్పంచ్ మీసాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



## ఏసీబీకి చిక్కిన గానుగ బండ గ్రామకార్యదర్శి కృష్ణ

**దశ, తుంగతుర్తి:** తుంగతు ర్తి మండల పరిధిలోని గానుబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి బరప టి కృష్ణ రూ. 6వేలు రూపాయలు ఓ వ్యక్తి నుండి లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసు కుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎ సిబి డిఎస్పి జగదీష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల నూతనంగా ఇంటి నిర్మాణం చేశా డు. అట్టి ఇంటికి ఇంటి నెంబర్ కా వాలని సంప్రదిస్తే రూ.6 వేలు లం చం ఇస్తేనే పని పూర్తవుతుందని చె ప్పడంతో అతను ఏసీబీ అధికారు లను ఆశ్రయించాడని తెలిపారు. ప్రస్తుతం కుక్కడం గ్రామంలో ఇంటి వద్ద ఆఫీసుల్లో సోదాలు జరుపుతు న్నామని అతడి పై అధికారి ఎంపీడీ వోను పిలిచి విచారిస్తున్నామని కృ ష్ణను కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అ ధికారి పనుల కోసం లంచం అడిగి తే 1064 నెంబర్ కు ఫోన్ చేయాలని వారి పేరు గోప్యంగా ఉంచుతా మని తెలిపారు.



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: నడిగూడెం సర్పంచ్

**దశ, నడిగూడెం:** స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా సర్పంచ్ దున్న శ్రీనివాస్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గురుకుల పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. గురుకుల విద్యను ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో నడిగూడెం గురుకుల పాఠశాలకు మంచి పేరు ఉందని, పేరు ప్రతిష్టలు మరింత పెంచేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నడిగూడెం గురుకుల పాఠశాలలో సీట్లు సాధించేందుకు విద్యార్థులు పోటీలు పడుతున్నారని అన్నారు.

నాణ్యమైన విద్యను అందిస్తున్నందున 100% ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. గురుకుల పాఠశాలను డిగ్రీ కళాశాలగా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అప్ గ్రేడ్ చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి పాఠశాల నివేదిక చదివి వినిపించారు. ఎంతోమంది విద్యార్థులు చదువులో, క్రీడల్లో విజయాలను సాధించి జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగవరపు రాము, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు సుహాసిని, ఉపాధ్యక్షులు రవి, కోశాధికారి స్వాతి, మహిళా ప్రతినిధి గణిత సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులపై లాఠీచార్జి నిరంకుశ పాలనకు నిదర్శనం

❖ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**దశ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** నిరుద్యోగులు శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడితే, వారిపై పోలీసులు లాఠీచార్జి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుద్యోగ యువతను మోసం చేస్తూనే ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వంను ప్రశ్నలు అడిగితే పోలీసు లాఠీలతో సమాధానం చెప్పడం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల ముందు "ప్రతి ఇంటికి ఉద్యోగం" అంటూ యువతను ఆశపెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే తన వారికి జాబులు, పదవులు పంచిందని ఆరోపించారు. నిరుద్యోగ యువత రక్తంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. నిరుద్యోగులకు తక్షణమే న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రజల పక్షాన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు అరెల్లి వినయ్ కుమార్, అనీష్, ఆదిత్య, విష్ణు, గణేష్, భాను, మహేష్, సాయితేజ, వివేక్, వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయనిధి

❖ ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

❖ 25 మందికి రూ.7,65,000 లక్షల చెక్కులు పంపిణీ



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని పేద కుటుంబాలు దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నామని పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు ఎంపీ ఆర్ఆర్ఆర్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్) 25 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న తదితరులుతో కలిసి శుక్రవారం ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి పరీక్ష ప్యాడ్ లు అందించిన ఎస్పీ

❖ విద్యార్థులు ఏకాగ్రత, శ్రద్ధ, లక్ష్యం కలిగి ఉండాలి.ఎక్కువగా వింటే ఎక్కువగా నేర్చుకోవచ్చు చెడు అలవాట్లకు, ఆకర్షణలకు గురికావద్దు.

❖ నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా

**దశ నడిగూడెం :** నడిగూడెం మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎస్పీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి 10వ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఏకాగ్రత శ్రద్ధ చూపాలని ఎక్కువగా వింటేనే ఎక్కువగా నేర్చుకోవచ్చని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని గొప్ప లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులకు



ఉపాధ్యాయులకు విద్యాసంస్థలకు మంచి పేరు తేవాలని అన్నారు. పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్, ఎంగ్ ఇండియా స్కూల్స్ స్థాపించి వసతితో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నదని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రింది తరగతుల్లో కష్ట పడి చదువుతే పై తరగతుల్లో బాగా రాణించవచ్చు అన్నారు.

చెడు అలవాట్లకు, ఆకర్షణలకు గుర్రై బంగారు భవిష్యత్తును కోల్పోవద్దు అని అన్నారు. ఎఫ్.ఐ.ఆర్ గురించి, డయల్ 100 గురించి, చట్టాల అమలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ అజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.